




HAPPY Independence DAY

# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

సోమవారం 2-02-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




# ఇది మన లెక్క...
# కాంగ్రెస్ గెలుపు పక్క

- మున్సిపాలిటీలో ఎగిరే తొలి జెండా కాంగ్రెస్ దే
- పార్టీని నమ్ముకున్న ప్రతి ఒక్కరికి అవకాశం వస్తుంది
- మాజీ ముఖ్యమంత్రి రాజశేఖరన్న ఉన్నప్పటి నుంచే కమ్యూనిస్టులతో అనుబంధం ఉంది
- అశ్వారావుపేట మున్సిపాలిటీ క్లీన్ స్వీప్ చేసి ముఖ్యమంత్రి కె కానుకగా ఇవ్వాలి... కొండ సురేఖ... రాష్ట్ర దేవాదాయ, అటవీశాఖ మంత్రి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జ్
- కార్యకర్తల సూచనల మేరకే అభ్యర్థుల ఎంపిక.. ఎమ్మెల్యే జారే

2లో



# ఆపరేషన్ స్మైల్ విజయవంతం

- సమిష్టి కృషితోనే బాల కార్మికు ల వ్యవస్థ జిల్లాలో పూర్తిగా నా శనం
- బాలలు బడులకి అంకితం కా వాలని జిల్లా పోలీసుల పిలు పుతో ఆపరేషన్ స్మైల్ విజయ వంతం
- జిల్లా లో 85 మంది బాల కార్మి కులకు విముక్తి జిల్లావ్యాప్తంగా 35 కేసుల న మోదు
- 79 మంది బాలురు, 6 గురు బాలికలను రక్షించిన యం త్రాంగం
- 24 బయటి రాష్ట్రాల బాల బా లికలను రక్షించిన ఆపరేషన్ స్మైల్ బృందం
- 81 ఐఆర్ రిపోర్ట్ ల నమోదు : జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



2లో

# యువకుడిపై మూకుమ్మడి దాడి..!

**నాకు ప్రాణహాని ఉంది**



(క్రైమ్ మిర్రర్): టేకులపల్లి మండలంలోని దాసుతండా పంచాయతీ రేగులతండా గ్రామంలోని యువకుడిపై యువకులు మూకుమ్మడి దాడి చేసిన ఘటన ఆదివారం మండలంలో చోటుచేసుకుంది. బాధితుడు ఇస్లావత్ సాయికృష్ణ విలేకరులతో మాట్లాడుతూ టేకులపల్లి మండలంలోని రేగులతండా గ్రామంలో క్రికెట్ ఆడుతున్న క్రమంలో ఒక్కసారిగా జీపులో వచ్చి అందులో ఉన్న కర్రలతో ఇస్లావత్ గణేష్, ఇస్లావత్ తిరుపతి, ఇస్లావత్ నందు, నిఖీల్ లు విచక్షణారహితంగా కొట్టారని సాయి ఆరోపించారు. ఆదే కాకుండా ఇంటిపై దాడికి వచ్చి, తండ్రి ఆరోగ్యం బాగా లేకున్నా దాడికి పాల్పడి, అడ్డొచ్చిన తల్లి కళ్ళల్లో కారం కొట్టారని, గొడ్డలితో దాడికి వచ్చారని, టేకులపల్లి పోలిస్ స్టేషన్ కు గాయాలతో ఫిర్యాదుకు వెళ్ళి దెగ్గరలో ఉన్న రిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నా నన్ను చంపడానికి ప్రయత్నం చేశారని సాయి ఆరోపించారు. టేకులపల్లి పోలిస్ ఫిర్యాదు చేసినట్లు పోలిస్ అధికారులు తనపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని తనకు ప్రాణహాని ఉందని బాధితుడు సాయికృష్ణ తెలిపారు.

# ఇది మన లెక్క... కాంగ్రెస్ గెలుపు పక్కా



**ఖమ్మం,(క్రైమ్ మిర్రర్):** అశ్వారావుపేట మున్సిపాలిటీ లో ఎగిరే తొలి జెండా కాంగ్రెస్ పార్టీ దేనని ఇది మన లెక్క కాంగ్రెస్ మున్సిపాలిటీ కైవసం చేసుకోవడం పక్కా అని రాష్ట్ర దేవాదాయ, అటవీశాఖ మంత్రి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి కొండా సురేఖ అన్నారు. ఆదివారం స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ అధ్యక్షతన పట్టణంలోని భద్రాచలం రోడ్డులో శ్రీ శ్రీ ఫంక్షన్ హాల్ లో మున్సిపాలిటీ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కొండా సురేఖ మాట్లాడుతూ కార్యకర్తల కష్టంతోనే ఎమ్మెల్యేలు మంత్రులుగా మేము ఈ స్థానంలో ఉన్నామని ఇప్పుడు మీకు ప్రజాప్రతినిధులుగా అవకాశం వచ్చిందన్నారు. ప్రజాక్షేత్రంలో నిలిచిన మీరు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలతో ప్రజలకు వివరిస్తూ స్థానిక సమస్యలను గుర్తిస్తూ గెలుపుకు బాట వేసుకోవాలన్నారు. కమ్యూనిస్టులు నిరంతరం ప్రజా సమస్యలపైనే పోరాటం చేస్తూ వారి సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా పని చేస్తారన్నారు . మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కమ్యూనిస్టులకు సముచిత స్థానం కల్పించారని ఇప్పుడు ఈ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీతో కలిసి వారు నడవడం మంచి పరిణామం అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రుల సహకారంతో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో పూర్తిస్థాయిలో మున్సిపాలిటీ గెలిచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కానుకగా ఇవ్వాలన్నారు.

## కార్యకర్తల సూచనల మేరకే అభ్యర్థుల ఎంపిక.. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రతి వార్డులోనూ పది మంది క్రియాశీలక కార్యకర్తలను ఎంపిక చేసి వారి సూచనలు, అభిప్రాయాలను పరిగణంలోనికి తీసుకొని పార్టీలో పోటీ చేసే అభ్యర్థులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. 22 వార్డులలో గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని పూర్తిస్థాయిలో మున్సిపాలిటీని గెలిపించుకొని సత్తా చాటుతామన్నారు . ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట ప్రసన్న ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, పిసిసి నాయకులు ఏనుగులు అర్జున్ రావు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీకటి కార్తీక్ నియోజకవర్గ నాయకులు జూపల్లి రమేష్ మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు సీనియర్ నాయకులు చిన్నంశెట్టి సత్యనారాయణ, జూపల్లి ప్రమోద్, ఆకుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ స్మైల్ విజయవంతం



జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ ను నిర్మూలించడానికి ఆపరేష న్ స్మైల్ పేరుతో జనవరి 1 నుండి 31 వరకు నెలరోజుల పాటు నిర్వహించిన కార్యక్ర మంలో జిల్లావ్యాప్తంగా 85 మంది బాలలను రక్షించి తల్లి దండ్రులకు, వసతి గృహాల్లో చేర్చి బాల కార్మికుల వ్యవస్థను నాశనం చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐ పిఎస్ ఒక పత్రిక ప్రకటన ద్వా రా తెలియజేశారు. అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ స్మైల్ ను విజయవంతం చేయ డం జరిగిందని తెలిపారు. ఈ ఆపరేషన్ స్మైల్ లో జిల్లా వ్యాప్తంగా 85 మంది పిల్లలను ర క్షించినట్టు అందులో 72 మంది పిల్లలను తల్లిదండ్రులకు, 13 మంది పిల్లలను వసతి గృహా లకు తరలించి సొంత వారికి అప్పగించినట్లు తెలిపారు. 85 మంది పిల్లలలో 79 మంది బాలురు, 6 గురు బాలికలు ఉన్న ట్టు తెలిపారు. జిల్లావ్యాప్తంగా 35 కేసులు నమోదు చేసి కఠి నంగా వ్యవహరించడం జరు గుతుందని తెలిపారు. ము ఖ్యంగా ఇతర రాష్ట్రాల వారు ఇందులో 24 మంది ఉన్నట్లు తెలిపారు. ఆపరేషన్ స్మైల్ లో భాగంగా జిల్లా వెల్ఫేర్ కమిటీ కార్మిక శాఖ, విద్యాశాఖ, చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, వైద్య శాఖ,ఎన్జీవోల సహకారంతో జి ల్లాలో ఆపరేషన్ స్మైల్ ను విజయవంతం చేసి బాల కార్మికుల ను గుర్తించి తగు చర్యలను తీ సుకున్నారు. ముఖ్యంగా రె స్క్యూ చేసిన వారిలో హోటల్ల లో, భవన నిర్మాణాలలో, ఇటుక బట్టిలలో పనులలో ఉన్న పి ల్లలను గుర్తించి తల్లిదండ్రులకు అందజేసి అవగాహన కల్పించ డం జరిగిందని బాలలను, బ డులకు పంపాలని తెలియజే యడం జరిగిందని తెలిపారు. ఇతర రాష్ట్రాల వారికి విడతల వారీగా వారి సొంత స్థలాలకు చేర్చి తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు అందజేయడం జరి గిందని తెలిపారు. చట్టప్రకారం నిబంధనలు అతిక్రమించిన వా రిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నెల రోజుల పాటు కొనసాగిన ఈ ఆపరేష న్ స్మైల్ తో ఆగకుండా, సంవ త్సరం పాటుగా బాల కార్మికు లు కనబడినట్లయితే వెంటనే డయల్ 100 ద్వారా తెలియ జేయాలని సూచించారు. సమాచారం అందించిన వారి వి వరాలను గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.



# బిఆర్ఎస్ శ్రేణుల నిరసన

**రామకృష్ణాపూర్, (క్రైమ్ మిర్రర్):** బిఆర్ఎస్ అధినేత కేసిఆర్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ నోటీసులు జారీ చేసిందని ఆరోపిస్తూ రామకృష్ణాపూర్ పట్టణంలో బిఆర్ఎస్ శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు నల్ల బ్యాడ్జీలు ధరించి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో చెన్నూరు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ రాజా రమేష్, పట్టణ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, సీనియర్ నాయకులు రామిడి కుమార్, ఆశనవేని రాజన్న, జాడి శ్రీను, పోగుల మల్లయ్య, యువ నాయకులు జక్కనబోయిన కుమార్, మూర్తి, మహేందర్, పిల్లి రవి, శశి కుమార్ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురు జ్ఞాపకాలు స్నేహ బంధాల ఘన సన్మానం

### ఇందారం జెడ్పీహెచ్ఎస్ 1991,92 బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం

**జైపూర్: ఫిబ్రవరి(క్రైమ్ మిర్రర్):** కాలం మారినా, జీవన ప్రయాణాలు ఎంత దూరం తీసుకెళ్లినాడ పాఠశాల జ్ఞాపకాలు మాత్రం ఎప్పటికీ మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి అంటూ.కాని జైపూర్ మండలంలోని ఇందారం జెడ్పీ హైస్కూల్‌కు చెందిన 1991.92 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఇదే భావనతో మళ్లీ ఒకే చోట కలుసుకున్నారు. శుక్రవారం ఇందారం హైస్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం భావోద్వేగాలు, ఆనందం, గర్వంతో నిండిపోయింది.ఒకే బెంచ్‌పై కూర్చొని చదువుకున్న మిత్రులు, నాటి అల్లరి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ నవ్వులతో పాఠశాల ఆవరణను నింపారు. అప్పటి రోజుల్ని తలుచుకుంటూ, గురువుల చెప్పిన మాటలు, పాఠాలు ఎలా తమ జీవితాలను మలిచాయో పరస్పరం పంచుకున్నారు. ఈ సందర్భంగా ఈ బ్యాచ్‌కు చెందిన పలువురు విద్యార్థులు దేశ విదేశాల్లో ఉన్నత స్థాయికి ఎదిగిన విషయాన్ని గుర్తు చేస్తూ ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అమెరికలో సాఫ్ట్‌వేర్ రంగంలో ఉన్నత ఉద్యోగం చేస్తున్న ముక్త రవికుమార్, సింగపూర్‌లో మంచి ఉద్యోగంతో అక్కడే స్థిరపడిన బోయిని సమ్మన్న, అంతర్‌రాష్ట్ర స్థాయిలో విజయవంతమైన వ్యాపారవేత్తగా ఎదిగిన రాచర్ల చంద్రశేఖర్‌లను మిత్రులు ఘనంగా సత్కరించారు. వారి విజయాలు నేటి విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.ప్రస్తుత హెచ్‌ఎం (ఎంఈఓ) ఈ సందర్భంగా మాట్లాడుతూ, 199192 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఇప్పటికీ తమ పాఠశాల అభివృద్ధికి ఏదో ఒక రూపంలో సహకరిస్తుండటం అభినందనీయమని కొనియాడారు. ఇది నిజమైన పూర్వ విద్యార్థుల బాధ్యతకు నిదర్శనమని పేర్కొన్నారు.



# టీజీ బీసివై పార్టీ పీఏసీ సభ్యుడిగా చిలకల శ్రీనివాస యాదవ్ నియామకం

**చౌటుప్పల్, ఫిబ్రవరి 01, క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాజకీయాల్లో భారత చైతన్య యువజన పార్టీ తెలంగాణ రాష్ట్ర పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ సభ్యుడిగా భువనగిరి జిల్లాకు చెందిన సీనియర్ సామాజిక నాయకుడు, విద్యావేత్త చిలకల శ్రీనివాస యాదవ్‌ను నియమిస్తూ పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం, బీసీ ,బహుజన,బలహీన వర్గాల హక్కుల సాధన కోసం చూపిస్తున్న అంకితభావం, పార్టీ సిద్ధాంతాలను క్షేత్రస్థాయిలో బలంగా తీసుకెళ్లే నాయకత్వ లక్షణాలను గుర్తించి ఈ కీలక బాధ్యతను అప్పగించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. విద్యా రంగంలో విశేష సేవలు అందించిన చిలకల శ్రీనివాస యాదవ్ అనేక విద్యాసంస్థలను స్థాపించి వేలాది మంది విద్యార్థుల జీవితాలకు దిశానిర్దేశం చేసిన వ్యక్తిగా సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందారన్నారు. సామాజిక సేవతో పాటు రాజకీయ రంగంలోనూ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా,ప్రజా సమస్యలపై ధైర్యంగా స్వరం వినిపించే వ్యక్తిగా గుర్తించి నియమించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా చిలకల శ్రీనివాస యాదవ్ మాట్లాడుతూ.. తనపై విశ్వాసం ఉంచి తెలంగాణ పీఏసీ సభ్యుడిగా



అవకాశం కల్పించిన పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో బీసివై పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పోరాడే శక్తివంతమైన రాజకీయ వేదికగా తీర్చిదిద్దేందుకు తన వంతు బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తానని ఆయన స్పష్టం చేశారు. యువత, రైతులు, కార్మికులు, బీసీ, బలహీన వర్గాల సమస్యలను నేరుగా పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి, వారి హక్కుల సాధన కోసం రాజీలేని పోరాటం చేస్తానని ఆయన ప్రకటించారు. ప్రజల గొంతుకగా, ప్రజల పక్షాన నిలిచే నాయకుడిగా ముందుకు సాగడమే తన లక్ష్యమని ఆయన ఉద్ఘాటించారు. తెలంగాణలో బీసివై పార్టీ రాజకీయ వ్యూహాలను మరింత బలపరిచే దిశగా ఈ నియామకం కీలక మలుపుగా మారనుందని పార్టీ శ్రేణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి.

# సిట్ విచారణ పేరుతో కేసీఆర్‌పై వేధింపులు అప్రజాస్వామికం

**రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** తెలంగాణ తెచ్చిన నాయకుడిపై రేవంత్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు చేపట్టడం ప్రజాస్వామికమని, కెసిఆర్ కు సిట్ నోటీసులు జారీ చేయడం పట్ల తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సిట్ విచారణ పేరిట బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ను వేధించడం అత్యంత దుర్మార్గమైన చర్యగా ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడిపై రాజకీయ కక్షతో చర్యలకు పాల్పడటం రేవంత్ రెడ్డి ప్రభుత్వ అప్రజాస్వామిక వైఖరికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. కేసీఆర్ సిట్ విచారణకు హాజరుకానున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి. తెలంగాణ అంతటా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలను తగలబెట్టడంతో పాటు, నియోజకవర్గ స్థాయిలో భారీ ఎత్తున బైక్ ర్యాలీలు నిర్వహిస్తూ ప్రభుత్వ దమనకాండకు వ్యతిరేకంగా నిరసనలు తెలిపారు. కేసీఆర్‌కు మద్దతుగా, రేవంత్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో రాష్ట్రం మార్మోగింది. ఈ నేపథ్యంలో వెల్దండ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో గోలి శ్రీనివాస్ రెడ్డి రేవంత్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "తెలంగాణ కోసం తన జీవితాన్నే అర్పించిన నాయకుడు కేసీఆర్. అలాంటి వ్యక్తిపై సిట్ విచారణ పేరుతో వేధింపులకు దిగడం అంటే తెలంగాణ ప్రజల మనోభావాలను అవమానించడమే" అని ఆయన అన్నారు. ప్రజా సమస్యలు పక్కనపెట్టి ప్రతిపక్షాలను అణిచివేయడమే లక్ష్యంగా రేవంత్ ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే నియంతృత్వ పోకడలు ప్రదర్శిస్తూ, ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తోందని



ఆరోపించారు. రాజకీయ లబ్ధి కోసం కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకోవడం చరిత్రలో చెడ్డ ఉదాహరణగా మిగిలిపోతుందని హెచ్చరించారు. కేసీఆర్‌పై ఎలాంటి అక్రమ, అన్యాయ చర్యలకు పాల్పడినా బీఆర్ఎస్ పార్టీతో పాటు తెలంగాణ ప్రజలు చూస్తూ ఊరుకోరని గోలి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఇది కేసీఆర్ వ్యక్తిగత అంశం కాదని, తెలంగాణ ఆత్మగౌరవానికి సంబంధించిన పోరాటమని అన్నారు. అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు సిద్ధమని ఆయన హెచ్చరించారు. సిట్ విచారణ పేరిట ప్రారంభమైన ఈ రాజకీయ కక్ష సాధింపు తెలంగాణ రాజకీయాలను ప్రమాదకర మలుపు తిప్పుతోందని, రేవంత్ ప్రభుత్వం తన వైఖరిని తక్షణమే మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని చెప్పారు. సమావేశంలో మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, జిల్లా నాయకులు నాగులు నాయక్, మాజీ సర్పంచ్ అంజి నాయక్,వార్డు సభ్యులు సునీత ఆనంద్,మాజీ ఎంపీటీసీ హన్మంతు,మాజీ ఎంపీటీసీ లింగం, ఉప సర్పంచ్ అల్వాల్ యాదవ్, అంజి మాస్టర్, అశోక్, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం కేసీఆర్ కు సిట్ నోటీలు ఇవ్వడంపై..బీఆర్ఎస్ నాయకుల నిరసనలు

**నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు కేదారి గీత ఆధ్వర్యంలో**

**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** మాజీ సీఎం కేసీఆర్ పై అక్రమ కేసులు విచారణ పేరుతో సిట్ నోటీసులను నిరసిస్తూ మహాదేవపూర్ మండల బీఆర్ఎస్ నాయకులు ఆందోళన చేపట్టారు. జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలంలో బీఆర్ఎస్ నాయకులు కేదారి గీత ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన నిర్వహించారు. మహాదేవపూర్ మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. దహన కార్యక్రమం అనంతరం రాస్తారోకో చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేసీఆర్ పై రాజకీయ కక్షతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న వేధింపులను నిరసిస్తూ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకుల నిరసన కార్యక్రమాలను చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో సూరారం మాజీ సర్పంచి నాగుల లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పెండ్యాల మనోహర్, తాడూరి గోపాల్, బాసాని సాంబమూర్తి, కళ్యాణ్ రావు, మరియు బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.





# బీఆర్ఎస్ నాయకులు ముందస్తు అరెస్ట్

**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** కేసిఆర్ సిట్ విచారణ కు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో నిరసన కు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహాదేవపూర్ మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులను ఆదివారం పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా లింగంపల్లి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ... బీఆర్ఎస్ సైనికులుగా కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రి చేసే దాకా కలిసికట్టుగా పని చేస్తామని, అటెన్షన్ డైవర్షన్ గేమ్ లు ఆడినా.. అర్జునుడి కన్ను మాదిరి రేవంత్ రెడ్డి అవినీతిపై, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు పైనే మా పోరాటం ఉంటుందని స్పష్టం చేశారు. సిట్ విచారణ జరుగుతున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకే ఈ చర్యలు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్, మహాదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపద బాపు, మహాదేవపూర్ టౌన్ ప్రెసిడెంట్ కూరాతోట రాకేష్, యూత్ ప్రెసిడెంట్ అలీం ఖాన్, మరియూ సీనియర్ నాయకులు ప్రకాష్, బాపురావు, లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.

# ఆత్మకూరు(ఎం)లో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ కు నిరసన సెగ

**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్, ఫిబ్రవరి 01:** తెలంగాణా జాతిపిత బాపు కెసిఆర్ కి సిట్ ఇచ్చిన అక్రమ నోటీసుకు నిరసనగా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన రాస్తారోకో కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తకు దారి తీసింది. రాయిగిరి-మోత్కూర్ మెయిన్ రోడ్డు గుండా ప్రయాణిస్తున్న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ను అడ్డుకున్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణులను వాహనాలకు, ప్రయాణికులకు ఆటంకం కలుగకుండా పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం) గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు యాస ఇంద్ర రెడ్డి, ప్రతికంఠం పూర్ణ చందర్ రాజు, కోరే బిక్షపతి,మాజీ ఎంపీటీసీ యాస కవిత,మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ, పొన్నగని జయశ్రీ,సర్పంచ్లు ఎరుకల యాతిశ్వర్ గౌడ్,కొంగరి యాదగిరి,కోలా సత్తయ్య,సుంకరి పరుశరాములు,కట్టేకోలా శ్రీహరి, లోడి శ్రీనివాస్,పురుషోత్తం రెడ్డి, గజ్జెల్లి శంకర్,గుండెగాని సత్తయ్య,దొండ పురుషోత్తం రెడ్డి, కోరే బీరప్ప,లోడి మధు,మజ్జిగ రాంబాబు,గట్టు శంకర్,నాతి స్వామి,నాతి రాజు,రంగ సత్యనారాయణ,కొండపల్లి అబ్బాసాయిలు,ఎండీ అజీమొద్దీన్,బూడిద వెంకన్న, మాధ సత్తయ్య,కొమ్మరాజుల శ్రీను,వరికుప్పల మల్లేష్,గడ్డం సతీష్,గట్టు విశాల్,నాతి మల్లికార్జున్,గడ్డం గణేష్,రాగటి మల్లేష్,పంజాల రాజు, ఎలిమినేటి మత్స్యగిరి,మహ్మద్ యూనుస్,మహ్మద్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.



# ఓం నమఃశివాయ...హర హర మహాదేవ శంభో శంకర..

- నేత్ర పర్వంగా ఎల్లకొండ శ్రీ పార్వతీపరమేశ్వరుల గిరిప్రదక్షిణ...
- గిరి ప్రదక్షిణలో పాల్గొన్న దేవాలయ చైర్మన్ పెట్లోళ్ల భరత్ రెడ్డి,గ్రామస్తులు.భక్తులు..

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** ఓం నమఃశివాయ.హర హర మహాదేవ శంభో శంకర అంటూ భక్తులు నామ స్మరణ..భజనలు,కరతాళాల నడుమ ఎల్లకొండ శ్రీ పార్వతీపరమేశ్వర స్వామి దేవాలయ గిరి ప్రదక్షిణ అత్యంత వైభవంగా కొనసాగింది.ఆదివారం మాఘ శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకొని వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం ఎల్లకొండ గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ పార్వతీపరమేశ్వరుల వారి క్షేత్రం చుట్టూ ఆలయ చైర్మన్ పట్లోళ్ల భరత్ రెడ్డి,ఆలయ అర్చకుల,గ్రామస్తుల,భక్తుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున గిరిప్రదక్షిణ నిర్వహించారు.ముందుగా ఈ రాథోత్సవం ప్రదేశం నుండి ప్రారంభమై కొండ చుట్టూ కాలినడకన భక్తులు ప్రదక్షిణలు చేశారు.అనంతరం కొండపైకి చేరుకుని ఆలయంలోని పార్వతీపరమేశ్వర స్వామి వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పట్లోళ్ల భరత్ రెడ్డి,గ్రామస్తులు మాట్లాడారు.గిరి ప్రదక్షిణ చేయడం వల్ల పాపాలు తొలగిపోయి,ఆధ్యాత్మిక, శారీరక, మానసిక ప్రయోజనాలతో పాటు కోరికలు నెరవేరుతాయని,మోక్షాన్ని పొందుతారని చెప్పారు.శివ స్వరూపమైన కొండచుట్టు కాలినడకన తిరగడాన్ని గిరిప్రదక్షిణ లేదా గిరివలం అంటారు.ముఖ్యంగా పౌర్ణమి రోజుల్లోగిరి ప్రదక్షిణ చేస్తే శివానుగ్రహం కలుగుతుందని అనేక పురాణాల్లో తెలియపరిచారన్నారు.గిరి ప్రదక్షిణ మహత్యం కొండను సాక్షాత్తు శివలింగంగా భావిస్తారని కాబ్బటి ఈ ప్రదక్షిణ చేయడం అంటే శివుని చుట్టూ ప్రదక్షిణ చేయడమేన్నని, నిష్కల్మషమైన మనసుతో చేసే గిరిప్రదక్షిణ సకల పాపాలను,కర్మలను భస్మం చేస్తుందని చెప్పారు.గిరి ప్రదక్షిణ సమయంలో కొండ ఆధ్యాత్మిక శక్తితో నిండి ఉంటుందని సాక్షాత్ రమణ మహర్షులవారే ఈ విషయాన్ని తెలియపరిచారని వివరించారు.గిరి ప్రదక్షిణ సవ్య దిశలో ప్రారంభించి అష్ట లింగ దర్శనం చేయడం ద్వారా ఇంద్ర,అగ్ని,యమ ,నిరుతి,వరుణ,వాయు,కుబేర,ఈశాన్య లింగాలు దర్శనమిస్తాయని చెప్పారు.సాక్షాత్ పరమశివుడే స్వయంగా ఎల్లకొండ కొండపై వెలసినందున గ్రామానికి -వెండికొండ -గా నామకరణం వచ్చిందన్న విషయం ఎల్లకొండ స్థల పురాణమందు కలదని అన్నారు.వెండి అంటే రజితం అని అర్థం పరమశివునికి రజితాచలవాసి అనే పేరు కూడా ఉందని,కైలాసాన్ని రజిత పర్వతం అని కూడా అంటారు.ఇంత ఘన చరిత్ర కలిగినటువంటి ఎల్లకొండ గిరి చుట్టూ (కొండ )గిరి ప్రదక్షిణ చేయడం అందరి పూర్వజన్మ సుకృతంగా భావించి, గ్రామ పెద్దలు భగవద్భక్తులు అందరూ గిరి ప్రదక్షిణ చేయాలని నిర్ణయించి గిరి ప్రదక్షిణ విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భజన మండలి సభ్యులు, భక్తులు, అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎంజేపీటీ లు విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తాయి

- ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల వార్షికోత్సవం...
- మహాత్మ జ్యోతిబాపూలే గురుకులాలు విద్యార్థుల భవిష్యత్తుకు సోపానాలు...
- విద్యార్థుల భవిష్యత్తుకు మొదటి మెట్టు పాఠశాల...
- విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని అత్యున్నత శిఖరాలను చేరుకోవాలి...
- ఎంజేపీటీ పాఠశాల, కళాశాల సంచిక విడుదల
- ఆర్సిఓ గౌతమ్ కుమార్ రెడ్డి,ఏజీవోలు వెంకట్రావు, వెంకటేశ్వర్ రెడ్డి
- తూప్రాన్ పేట సర్పంచ్ బక్కతట్ల రాధిక శ్రీశైలం
- ఎంజేపీటీ పాఠశాల,కళాశాల ప్రిన్సిపల్ బుసిరెడ్డి శిరీష





**చౌటుప్పల్.ఫిబ్రవరి 01. క్రైమ్ మిర్రర్:** మహాత్మ జ్యోతిబాపూలే గురుకులాలు విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తాయని, విద్యార్థుల భవిష్యత్తుకు పాఠశాలలోనే పునాది పడుతుందని మహాత్మ జ్యోతిబాపూలే హైదరాబాద్ ఆర్సిఓ గౌతమ్ కుమార్ రెడ్డి తెలిపారు.శనివారం చౌటుప్పల్ మండలం, తూప్రాన్ పేట గ్రామ పరిధిలోని ఎంజేపీటీ ముషీరాబాద్ అండ్ చార్మినార్ పాఠశాల,కళాశాల 2026 వార్షికోత్సవ కార్యక్రమాలు ప్రిన్సిపల్ బుసిరెడ్డి శిరీష ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తూప్రాంపేట గ్రామ సర్పంచ్ బక్కతట్ల రాధిక శ్రీశైలం దంపతులు, హైదరాబాద్ ఆర్సిఓ గౌతమ్ కుమార్ రెడ్డి,ఏ జీవో లు వెంకట్రావు, వెంకటేశ్వర్ రెడ్డి, జిహెచ్ఎం రిటైర్డ్ ఆఫీసర్ సిహెచ్ రవీంద్ర చారి పాల్గొని పాఠశాల ప్రిన్సిపాల్ బి.శిరీష తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్తుకు మొదటి మెట్టు పాఠశాలని,గురుకుల పాఠశాలలో చదువుకున్న ఎంతో మంది పూర్వ విద్యార్థులు నేడు గొప్ప ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారని విద్యార్థులకు తెలియజేశారు. తల్లిదండ్రులకు, చదువుకున్న పాఠశాలకు, విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు మంచి పేరు తెచ్చి పెట్టే విధంగా నడవడిక ఉండాలన్నారు. ఏ రంగంలో చూసిన గురుకుల విద్యార్థులే అధిక సంఖ్యలో ఉన్నత స్థాయిలో ఉన్నారని గుర్తు చేశారు.విద్యార్థి దశ నుండే క్రమశిక్షణతో మెలిగి ఉన్నత శిఖరాలకు చేరుకొని దేశానికి సేవ చేయాలని ఉద్బోధించారు.ఎక్కడ పోటీ ఉంటుందో అక్కడ పోరాడే పఠిమను విద్యార్థులు అలవర్చుకోవాలన్నారు. పాఠశాల వార్షికోత్సవం లో భాగంగా హైదరాబాద్ ఆర్సిఓ గౌతమ్ కుమార్ రెడ్డి విద్యార్థులను మేల్కొల్పే పాట పాడి ఉత్సాహపరిచారు. ప్రిన్సిపల్ బి శిరీష ఆధ్వర్యంలో అనంతరం పాఠశాల,కళాశాల మ్యాగజైన్ ను విశిష్ట అతిథుల చేతుల విడుదల చేశారు. మ్యాగజైన్లోని వ్యాసాలు, ఛాయాచిత్రాలను చూసి విచ్చేసిన అతిథులు ప్రిన్సిపల్ బి.శిరీషను ప్రత్యేకంగా అభినందించారు.

### విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు:బక్కతట్ల రాధిక శ్రీశైలం

విద్యార్థులు కష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో నిలుస్తారని తూప్రాన్ పేట గ్రామ సర్పంచ్ బక్కతట్ల రాధిక శ్రీశైలం తెలిపారు. శనివారం గ్రామ పరిధిలోని ఎం జె పి టి పాఠశాల,కళాశాలలో జరిగిన వార్షికోత్సవ కార్యక్రమానికి వారు విశిష్ట అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... పాఠశాల వార్షికోత్సవం అంటే విద్యార్థుల ప్రతిభను, పాఠశాల విజయాలను ప్రదర్శించే ఒక అద్భుతమైన వేదిక అని తెలిపారు. విద్యార్థులు చదువుని ఇష్టంగా ఎంచుకొని ముందుకు సాగాలని తెలిపారు. గురుకుల విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తున్నారని తెలిపారు. గురుకులంలో చదువుకున్న విద్యార్థులు దేశ విదేశాల్లో ఉన్నత స్థానంలో ఉన్నారని విద్యార్థులకు గుర్తు చేశారు.రానున్న పది, ఇంటర్ వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పాఠశాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. సంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు చదువు, క్రీడలు ఇతర రంగాలలో సాధించిన ప్రతిభకు వారి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.ప్రిన్సిపాల్ శిరీషను, ఉపాధ్యాయులను అభినందించారు.

### విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని అత్యున్నత శిఖరాలు చేరుకోవాలి: ప్రిన్సిపల్ బి.శిరీష

శనివారం మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల కళాశాలలో జరిగిన పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి.శిరీష పాల్గొని మాట్లాడుతూ... విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని అత్యున్నత శిఖరాలను చేరుకోవాలని తెలిపారు.పది,ఇంటర్ విద్యార్థులు రానున్న వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యలో రాణించి మన మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల పేరు ప్రఖ్యాతలను రాష్ట్ర, అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింప జేయాలని విద్యార్థులకు తెలిపారు. ఇదే సంస్థ పాఠశాలలో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకున్న పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.వార్షికోత్సవ కార్యక్రమానికి వచ్చిన విశిష్ట అతిథులను ప్రిన్సిపల్ బి.శిరీష, పాఠశాల,కళాశాల ఉపాధ్యాయులు మెమొంటోల్లు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.2006 సంవత్సరంలో పాఠశాలలో నిర్వహించిన పలు క్రీడా పోటీలు,సాంస్కృతిక కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థులకు ఆహ్వానితుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆహుతులను, సభికులను విశేషంగా కట్టుకున్నాయి.పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తోడ్పాటు అందించిన ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమంలో తూప్రాన్ పేట గ్రామ సర్పంచ్ బక్కతట్ల రాధిక శ్రీశైలం, హైదరాబాద్ ఆర్సిఓ గౌతమ్ కుమార్ రెడ్డి,ఏ జీవోలు వెంకట్రావు, వెంకటేశ్వర్ రెడ్డి, జిహెచ్ఎం రిటైర్డ్ ఆఫీసర్ సిహెచ్ రవీంద్ర చారి, పాఠశాల,కళాశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.





## దివ్య ఎంటర్ ప్రైజెస్, ఎం ఆర్ కె హోమ్ ఇంటీ రియర్స్ ప్రారంభోత్సవం..

ప్రారంభించిన సీనియర్ నాయకులు ముప్ప సత్యనారాయణ, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ లయన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్..

శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ : మదినగూడలో ప్రసాద్స్ ఫౌండేషన్ సభ్యులు ఎం ఆర్ కే చౌదరి నూతన వ్యాపార సంస్థ దివ్య ఎంటర్ ప్రైజెస్, ఎం ఆర్ కె హోమ్ ఇంటీ రియర్స్ ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముప్ప సత్యనారాయణ చేతులమీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ లయన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ పాల్గొని ఎం.ఆర్.కే చౌదరి కి శుభాకాంక్షలు తెలియజేస్తూ అభివృద్ధిలోకి సంస్థ ఎదిగి ఆర్థిక పరంగా పరిపుష్టం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యు. సాంబశివ రావు, వెంకట్రావ్, రావల శ్రీనివాస్ చౌదరి, శ్రీకాంత్ చౌదరి, పెద్ద బాబు చౌదరి, భాస్కర్, ప్రసన్న, దివ్య, ఎం. జనిత్ చౌదరి, మోక్షిత, సన్నిత తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరి సహకార సంఘం నూతన కార్యవర్గం



చిట్యాల క్రైమ్ మిర్రర్:చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని శ్రీ పాండురంగ కుమ్మరి వృత్తిదారుల సహకార సంఘం. లి. (రి. నెం 206/1999) ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగినది తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆదేశాల మేరకు ఈరోజు పెద్ద కాపర్తి గ్రామంలో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగినది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కమిటీ సభ్యులు తాడూరి చంద్రం, నకిరే కాల్ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ నిమ్మనగోటి వెంకన్న ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగినది. అదేవిధంగా నకిరేకల్ నియోజకవర్గ 6 మండలాల సర్వసభ్య సమావేశపు కరపత్రం పంపిణీ చేయడం జరిగినది. అధ్యక్షులు నీలకంఠం నరేష్, కార్యదర్శి ఊట్కూరి రమేష్, ఉపాధ్యక్షులుసిలివేరు గోపాల్ , కోశాధికారినీలకంఠం కిష్టయ్య అధ్యక్షులు నీలకంఠ నరేష్ మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 8 దశాబ్దాలు కావస్తున్నా. కుమ్మరులు చట్టసభల్లో ఇంతవరకుఅడుగుపెట్టకపోవడం పై ఆలోచించాలన్నారు. స్వతంత్రం వచ్చిన నాటి నుంచి జనాభా దమాషా లెక్కల ప్రకారం తీసుకుంటే 18 మంది కుమ్మరులు ఎమ్మెల్యేలు కావాలి. కానీ ఒక్కరు కాలేకపోతున్నారు.తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సమగ్ర కుటుంబ సర్వేలో 100 మందిలో ఒక కుమ్మరి కులస్తుడు ఉంటే..300 మందిలోఒక వెలమ కులస్తుడు ఉన్నారన్నారు .కానీ కుమ్మరులలో ఒక్కరు కూడా ఎమ్మెల్యే కాకపోగా, వెలమ కులస్తుల్లో మాత్రం 13 మంది ఎమ్మెల్యేలు చట్టసభల్లో అడుగుపెడుతున్నారు. .ఈ కార్యక్రమంలో నీలకంఠం ముత్తయ్య, నీలకంఠం లింగస్వామి, ఊట్కూరి నరసింహ, సిలువేరు బాలకృష్ణ, నీలకంఠం రాజు, నీలకంఠం సాయి, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధి.. ప్రజల సంక్షేమ అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- కడ్తాల్ సర్పంచ్ రాయికంటి బిక్షపతి

క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (కడ్తాల్): గ్రామాల అభివృద్ధి పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కడ్తాల్ సర్పంచ్ రాయికంటి బిక్షపతి అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచడం, శాశ్వత మౌలిక సదుపాయాలను కల్పించడమే లక్ష్యంగా కడ్తాల్ పట్టణంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి రూ.10 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో మరియు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కడ్తాల్ మండల కేంద్రానికి ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా కేటాయించబడిన 10 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణాన్ని చేపట్టామని అన్నారు. కడ్తాల్ పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ఆ దిశగా మా నాయకులతో కలిసి తాను శాయశక్తుల కృషి చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా దూసుకెళ్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో గ్రామాలకు, పట్టణాలకు మహర్దశ వచ్చిందన్నారు. గత ప్రభుత్వ పాలకుల చేతుల్లో నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురైన అనేక గ్రామాలు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు.



అదేవిధంగా అన్ని గ్రామాలలో మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని జరుగుతుందని, అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఈరెడ్డి యాదగిరి రెడ్డి, వార్డు సభ్యులు మల్లయ్య, జాంగీర్ బాబా, కర్రోళ్ల రమేష్, ఎర్రోళ్ల రాఘవేందర్, చేగురి మహేష్, భానుకిరణ్, కొప్పు కృష్ణ, దుద్దు నాగరాజు, మంకీ మహేష్, ముత్తి కృష్ణ, సేవాదళ్ మండల అధ్యక్షులు లక్ష్మయ్య, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్యామ రాజేష్, నాయకులు సత్యం యాదవ్, జహంగీర్ అలీ, చెందోజి, వద్దే రాజు, రాయికంటి శ్రీను, రాములు, చెన్నయ్య, ఎర్రోళ్ల శ్రీకాంత్, ఇమ్రాన్ బాబా, రాజేందర్ గౌడ్, రమేష్, మల్లేష్, శ్రీకాంత్, మహేష్, రవి, లక్ష్మణ్, నరేష్, సత్తయ్య, జంగయ్య, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీలు పద్మశాలిలకు ప్రతినిధ్యం కల్పించాలి

- లేదంటే స్వతంత్రులుగా తమ శక్తి ఏమిటో చాటుతామని ప్రకటించిన రాజేంద్రనగర్ జేఏసీ.
- జేఏసీ ఆధ్వర్యంలో మార్కండేయనగర్ లో జరిగిన రాజకీయ చైతన్య సభకు అనూహ్యస్పందన.
- ముఖా ముఖి సమావేశం - సామూహిక భోజనాలతో సందడి చేసిన పద్మశాలిలు.





గండిపేట్: క్రైమ్ మిర్రర్:ఉమ్మడి మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో పద్మశాలీల సంఘటిత శక్తిని చూసి రాజకీయ పార్టీలు పిలిచి టికెట్ ఇవ్వాల్సిందేనని రాజేంద్రనగర్ పద్మశాలి జేఏసీ స్పష్టం చేసింది. జన బలం మాది, గెలిపించే ఓట్ల సంఖ్య మాదే అయినప్పుడు పద్మశాలి నాయకత్వాన్ని గెలిపించుకోవాల్సిన బాధ్యత తమదేనని తీర్మానించారు. గ్రేటర్ హైదరాబాద్ లో వార్డులు విలీనం, పునర్విభజనలో భాగంగా మైలార్ దేవ్ పల్లి డివిజన్ రెండుగా ఏర్పడుతున్న నేపథ్యంలో రాజేంద్రనగర్ సర్కిల్ పద్మశాలి జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం మార్కండేయనగర్ లో 'రాజకీయ చైతన్యం - పోటీకి పద్మశాలి సంసిద్ధత' పై విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ ప్రతినిధుల బృందం అందరి అభిప్రాయాలు సభా ముఖంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజకీయంగా పద్మశాలిలలో మరింత చైతన్యం తీసుకురావడానికి శాయశక్తులా కృషి చేస్తామన్నారు. మెజారిటీ ప్రజలుగా, ఓటర్లుగా ఉన్న తమ సామాజిక వర్గం నుంచి రానున్న ఎన్నికల్లో పోటీ చేసే వారికి తమ సంపూర్ణమద్దతు ప్రకటించారు. అందుకోసం త్వరలో కోర్ కమిటీని ఏర్పాటు చేయడంతో పాటు బస్తీల వారిగా సభలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రధానంగా వివిధ రాజకీయ పార్టీలలో నాయకులుగా కొనసాగుతున్న వారికి ఆయా పార్టీలు స్వతహాగా టికెట్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో స్వతంత్రులుగా పద్మశాలి శక్తి ఏమిటో చూపక తప్పదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మార్కండేయనగర్ పద్మశాలి సంఘం ప్రతినిధులు గద్దె క్రిష్ణ, ఏర్వ సత్యనారాయణ, కోట జగదీష్, మునగపాటి విష్ణు, పగిడిమర్రి సూర్యనారాయణ, విడెం రమేష్, గద్దె యాదగిరి, కోట శ్యామ్ కుమార్ తోపాటు జేఏసీ నాయకులు మునగపాటి వెంకటేష్, సంకూరి జయప్రకాష్, మసున వెంకటేష్, పులిజాల వివేకానంద, బొల్ల శ్రీనివాస్, గంజి వెంకటేష్, కాశిగారి యాదగిరి, కొక్కుల దత్తు, కొంపల్లి జగదీష్, బొల్ల నరేందర్, ఉస్కెమూరి శ్రీనివాస్, కైరంకొండ శంకర్, బొల్ల వెంకటేష్, యంజాల మహేష్ రాజ్, బిర్రు రాధాక్రిష్ట, గంజి లాలీశ్వర్,మ్యాకం ఈశ్వర్, సిరిసాల నారాయణ, వర్కల చందు, కోట పవన్ కుమార్, దొంతరాజు, కాశిగారి వెంకటేష్, శిరం దాస్ నరేందర్, పల్లాటి నర్సింహా, పిసికే భాస్కర్, సంకూరి శ్రీకాంత్, గంజి రాజు, రావుల నవీన్, గుత్తి మల్లేష్, శిరం దాస్ ప్రభాకర్, సిద్రాల రాజు, గంజి నరేష్, బాస క్రిష్ణ, గంజి తిరుపతయ్య, యాదగిరి భాస్కర్, కర్నాటి శ్రీనివాస్, మూశం నరేష్, గంజి ధనంజయ్, కెంచె వెంకటేష్, జి. వినోద్, భరత్ తో పాటు మహిళ ప్రతినిధులు గంజి పద్మమ్మ, పగిడిమర్రి ఉమాదేవి, కైరంకొండ లలిత, బోనకుర్తి కళావతి, గంజి ధనలక్ష్మీ, గుర్రం నివేదిత, గుర్రం సుగుణ, దువ్వ మంగమ్మ, మసున కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.



# కోదాడ మునిసిపల్ 31వ వార్డులో గడప గడపకు ప్రచారం

ఏర్నేని కుసుమ బాబు. ఎమ్మెల్యే పద్మావతి, మంత్రి

ఉత్తమ్ ల సహకారం తో వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ-

అమూల్యమైన ఓటు ఇవ్వాలని ఓటర్ల కు అభ్యర్థన-

**కోదాడ, ఫిబ్రవరి 01( క్రైమ్ మిర్రర్):** కోదాడ మునిసిపల్ 31వ వార్డులో అవార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యర్నేనీ కుసుమ బాబు మునిసిపల్ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. వార్డు లో గడప గడప కు వెళ్లి ఓటర్లకు తమ ఓటు వేయాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యే పద్మావతి, మంత్రి ఉత్తమ్ ల సహకారం తో వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాలు అమలు కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అన్నారు.వార్డు లో ఏ సమస్య ఉన్నా తప్పకుండా పరిష్కరిస్తా అన్నారు. వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటా నన్నారు. వార్డు లో తమ ప్రతి ఒక్కరు ఓటు వేసి అశ్వీర దించాలన్నారు. రాజకీయాల్లో పూర్తి అనుభవం ఉన్న వ్యక్తులమని , ప్రజా సేవా కోసమే పని చేస్తున్నామన్నారు.కాగా వార్డు లో ఆమె ప్రచారానికి మంచి స్పందన వస్తుంది.స్థానికులు కుసుమ వెంకట్ రత్నం బాబు తమ వద్దకు వచ్చిందని ఆనందోత్సవాలు వ్యక్తం చేస్తూ తమ పూర్తి మద్దత్తు కుసుమ బాబు, ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ లకే నని సానుకూలత వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పద్మావతి, సహకారం తో వార్డు అభివృద్ధి చేస్తా తోట జ్యోతి శ్రీనివాస్

**కోదాడ ఫిబ్రవరి 01 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ మునిసిపల్ 28 వ వార్డుకాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోట జ్యోతి శ్రీనివాస్ మునిసిపల్ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. వార్డు లో గడప గడప కు వెళ్లి ఓటర్ల ను తమ ఓటు వేయాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యే పద్మావతి, మంత్రి ఉత్తమ్ ల సహకారం తో వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాలు అమలు కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అన్నారు.వార్డు లో ఏ సమస్య ఉన్నా తప్పకుండా పరిష్కారానికి కృషి చేస్తా అన్నారు. వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని మమ్ములను ఆశీర్వదించి ఓటేయాలని అన్నారు రాజకీయాల్లో పూర్తి అనుభవం ఉన్నవ్యక్తులమని , ప్రజాసేవకోసమే పనిచేస్తున్నామన్నారు. కాగా వార్డు లో తమ ప్రచారానికి మంచి స్పందన వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# పల్లెర్ల పద్మశాలి ముద్దుబిడ్డ షోలాపూర్ మున్సిపల్ కార్పొరేటర్గా ఎన్నిక



కార్పోరేటర్ గా ఎన్నికైన పల్లెర్ల పద్మశాలి ముద్దుబిడ్డ గుర్రం సత్యనారాయణ

**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్, ఫిబ్రవరి 01:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలోని చేనేత సహకార సంఘం భవనంలో షోలాపూర్ మున్సిపాలిటీ కార్పోరేషన్ ఎన్నికల్లో గ్రామ పద్మశాలి ముద్దుబిడ్డ గుర్రం సత్యనారాయణ 13వ వార్డు కార్పోరేటర్ గా విజయం సాధించిన సందర్భంగా పల్లెర్ల గ్రామానికి విచ్చేసిన సందర్భంగా పద్మశాలి కుల బంధువులు , బిజెపి గ్రామశాఖ నాయకులు , సర్పంచ్ తండ మంజుల నర్సింహ గౌడ్ దంపతులు , మాజీ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి , గ్రామ ప్రముఖులు తదితరులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా కార్పోరేటర్ గుర్రం సత్యనారాయణ మాట్లాడుతూ షోలాపూర్ మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో కార్పోరేటర్ గా నా విజయం కేవలం పదవి లేదా వ్యక్తిత్వ విజయం కాదు అని ఇది నా బాల్య జ్ఞాపకాలకు , నా తల్లిదండ్రుల ఆశీస్సులు , నా కుటుంబ సభ్యుల సహకారం , వార్డు ప్రజలు నాపై ఉంచిన అపారమైన నమ్మకానికి దక్కిన గౌరవం అని అన్నారు . మేము షోలాపూర్ లో స్థిరపడిన మా పూర్వీకుల మూలాలు ఇక్కడే అని మా గుర్రం వారి కుటుంబ సభ్యులు ఇక్కడే వున్నారు. వారిని మరియు కుల బంధువులను కలవడానికి వచ్చానని అన్నారు.పద్మశాలీలు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని కోరారు . పద్మశాలీల కుటుంబాలకు అండగా ఉంటామని అన్నారు . కార్పోరేటర్ గా గెలిచిన నాకు బాధ్యత మరింత పెరిగిందని అన్నారు . ఈ కార్యక్రమం అనంతరం బిజెపి గ్రామశాఖ అభ్యర్థన మేరకు బిజెపి జెండాను ఆవిష్కరించారు . గ్రామంలోని గురుజును,సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని సందర్శించారు.గుర్రం వారి కుటుంబ సభ్యులను మర్యాద పూర్వకంగా కలుసుకొని వారి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తండ మంజుల నర్సింహ గౌడ్ , మాజీ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి , గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యులు ఏలూరి సుదర్శన్ , పొడుగు భార్గవి సత్యనారాయణ , లోడి మణికాంత్ గౌడ్ , ఆంబోజు కృష్ణ , చేనేత నాయకులు ఏలే విశ్వనాథం , పొడుగు వెంకటేష్ , గుర్రం నారాయణ , గుర్రం వాసుదేవ్ , సాయిని వెంకటేష్ , సాయిని అశోక్ , ఏలూరి వెంకటేష్ , గుర్రం భిక్షపతి , గుర్రం సంతోష్ , గుర్రం మల్లేష్ , పొడుగు సత్యనారాయణ , గుర్రం సుజాత , గుర్రం సునీత , బిజెపి నాయకులు ఎదుళ్ల మల్లారెడ్డి , గోరిపెల్లి మల్లారెడ్డి , వెంకన్న గౌడ్ , రమేష్ గౌడ్ , కార్పోరేటర్ సోదరులు గుర్రం లక్ష్మీ నారాయణ , గుర్రం చందు , షోలాపూర్ పద్మశాలి కులబందువులు , చేనేత నాయకులు , కార్మికులు, తదితరులు పాల్గొన్నారు .

# జి హెచ్ ఎం సి కార్పొరేటర్ గా బరిలో బలరామ్ యాదవ్..

ఎమ్మెల్యే గాంధీ కి అనుచరణ గణంతో వెళ్లి అవకాశం ఇవ్వాలని బలరామ్ యాదవ్ విజ్ఞప్తి..



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** రాబోయే జి హెచ్ ఎం సి ఎన్నికల్లో గెలుపు గుర్రాల కే ఎన్నికల్లో పోటీచేసే అవకాశం ఉంటుందని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, రాష్ట్ర పి ఎ సి ఛైర్మెన్ అరేకపుడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని శ్రీ రామ్ నగర్ ఏ బ్లాక్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బలరాం యాదవ్ 200మంది అనుచరులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ నీ కలిసి తనకు రాబోయే జి హెచ్ ఎం సి ఎన్నికల్లో శ్రీ రామ్ నగర్ కార్పొరేటర్ గా పోటీచేసే అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీచేసే అవకాశం కాంగ్రెస్ అధిష్టానం చూస్తుందని తాను కేవలం ప్రతిపాదనలు చేసి పంపడం వరకే తన పాత్ర ఉంటుందని అన్నారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజలకు సేవచేసే వారికి పార్టీ తప్పకుండ అవకాశం ఇస్తుందని అన్నారు. ఈ సారి ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల సంఖ్య పెరుగుతుందని అన్నారు. ప్రజల్లో పేరు ఉండి గెలిచే అభ్యర్థులకు మాత్రమే పోటీచేసే అవకాశం ఉటుందని వివరించారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ వారికీ అందుబాటు లో ఉన్నవారే గెలిచే ఎక్కువ అవకాశం ఉంటుందని అన్నారు. నేను ఇస్తామని చెప్పిన అధిష్టానం ఒప్పుకోదని వారుకూడా శాస్త్రీయంగా వారి సర్వేలో ఎవరూ విజయం సాధిస్తారో వారికే అవకాశం కల్పిస్తుందని వివరించారు. పని చేయండి ప్రజలకు అందుబాటుల్లో ఉంటూ వారి కష్టసుఖాల్లో భాగస్వాములై ప్రజా సేవకు అంకితం కావాలని బలరాం యాదవ్ కు సూచించారు. జి హెచ్ ఎం సి లో డివిజన్లు పెరిగే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఎన్నికలు మరో 6 నెలల సమయం ఉందని తెలిపారు. పార్టీ అన్ని విషయాలు పరిగణలోకి తీసుకోని గెలుపు గుర్రాలకే జి హెచ్ ఎం సి ఎన్నికల్లో పోటీచేసే అవకాశం కల్పిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో బలరాం యాదవ్ అనుచరులు సుమారు 200 మంది అభిమానులతో శ్రీరామ్ నగర్ బ్లాక్ నుంచి భారీ కన్వాయ్ తో ఎమ్మెల్యే స్వగృహానికి తరలివెళ్లారు. దారిపోడవున బలరాం యాదవ్ కు అనుకూలంగా నినాదాలు చేస్తూ అనునాయులు ఎమ్మెల్యే గాంధీ ని కలసి బలరాం యాదవ్ కు కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ గా అవకాశం కల్పించేలా సిఫారసు చేసే భాధ్యత మీరు తీసుకోవాలి గెలిపించుకుని తీసుకు వచ్చే బాధ్యత మాది అని తెలియజేశారు.

# సిపిఎం నిరసనలను జయప్రదం చేయండి

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్**

**చౌటుప్పల్.ఫిబ్రవరి 01.క్రైమ్ మిర్రర్:** సిపిఎం,వామపక్ష పార్టీల సుదీర్ఘ పోరాటాల ఫలితంగా వచ్చిన మహాత్మా గాంధీ పేరుమీద ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రద్దు చేసిందని దీని స్థానంలో "విబి – జి రామ్ జి" పేరుతో కొత్త చట్టాన్ని తెస్తూ నిధుల కోత, పనిదినాల కోతకు కుట్ర చేసిందని, కూలీల పొట్టగొట్టే కేంద్ర ప్రభుత్వ చర్యలకు నిరసనగా సిపిఎం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2 నుండి 15 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో మండల, పట్టణ కేంద్రాలలో నిరసనగా సభలు, ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ పిలుపునిచ్చారు. ఆదివారం చౌటుప్పల పట్టణంలోని కందాల రంగారెడ్డి భవనంలో సిపిఎం జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గుంటోజు శ్రీనివాస్ చారి అధ్యక్షతన జరగిన సమావేశంలో జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ.. పేదల పొట్ట కొట్టడానికి ఉపాధి హామీ చట్టం స్ఫూర్తికి విరుద్ధంగా, "విబి – జి రామ్ జి " అనే కొత్త చట్టాన్ని కేంద్రం తెచ్చిందని అన్నారు. పాత చట్టంలో 90శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం భరిస్తుంటే, కొత్త బిల్లులో రాష్ట్రాలపై 40 శాతం భారం మోపిందని విమర్శించారు. దీంతో ఆర్థిక స్తోమత లేని రాష్ట్రాలు ఈ భారాన్ని భరించలేక పథకాన్ని ఆపేసే కుట్ర ఇందులో స్పష్టంగా కనిపిస్తున్నది అన్నరు. వ్యవసాయ సీజన్లో 60 రోజుల పని దినాలను తొలగించాలనే నిబంధన కూలీలను తిరిగి యజమానుల వద్ద తక్కువ వేతనానికి బానిసలుగా మార్చే కుట్ర కోనము దాగిందాని అన్నారు. ఈ కొత్త చట్టం వల్ల రాజ్యాంగం కల్పించిన 'పని హక్కు' ను కూలీలు కోల్పోతున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 60 లక్షల మంది కూలీలు ఈ పథకంపై ఆధారపడి ఉన్నారని కొత్త చట్టం వల్ల నిధులు, పనిదినాలు పూర్తిగా



తగ్గిపోతాయని, కూలీలు వలస బాట పట్టవలసి వస్తుంది అన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తక్షణమే విబి – జి రామ్ జి చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని, 2005 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా కొనసాగించాలని, పని దినాలను 200 రోజులకు పెంచడంతో పాటు రోజువారీ వేతనం రూ.800లకు పెంచాలని, పట్టణ పేదలకు కూడా ఈ చట్టాన్ని వర్తింపజేయాలని అన్నారు.నిధులు మొత్తం కేంద్రమే భరించాలని,చట్టం అమలు బాధ్యత కేంద్రమే తీసుకోవాలని జహంగీర్ డిమాండ్ చేసినారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా,బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం,జెల్లెల పెంటయ్య, బూరుగు కృష్ణారెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు యండి పాషా, గంగాదేవి సైదులు,గోశిక కరుణాకర్, అవ్వారు రామేశ్వరి, సిరిపంగి స్వామి, కొమటిరెడ్డి చంద్రారెడ్డి, బొల్లు యాదగిరి, బొడ్డుపల్లి వెంకటేష్, మద్దెల రాజయ్య,దొడ యాదిరెడ్డి,గుండు వెంకట్ నర్సు, మాయ కృష్ణ, గడ్డం వెంకటేష్, మధ్యపురం రాజు,రాచకొండ రాములమ్మ, వనం ఉపేందర్, కోట రామచంద్రారెడ్డి, గణపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఒకటో వార్డు ప్రచారంలో పాల్గొన్న - ఎమ్మెల్యే వీరేశం

**గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తా ,ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తి జిట్ట నాగేష్**

**ప్రచారంలో ఎమ్మెల్యే వేముల వీరేశం**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** శివనేని గూడెం లో కాంగ్రెస్ బలపర్చిన సిపిఎం అభ్యర్థి జిట్ట నగేష్ ను కౌన్సిలర్ గా గెలిపించాలని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం ప్రజలకు విజ్ఞప్తి చేశారు.చిట్యాల మున్సిపల్ పరిధిలోని 1 వ వార్డు ( శివనేనిగూడెం) లో ఆదివారం నాడు ప్రచారం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పై అవగాహన ఉన్న నగేష్ కు ప్రజలు అత్యధిక ఓట్లు వేసి గెలిపిస్తే ఆ గ్రామ అభివృద్ధి కి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.మిత్రపక్షాల నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అభ్యర్థి జిట్ట నగేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు



గోంద్ర మహేందర్ రెడ్డి,దేవనక పెద్దయ్య, రుద్రవరం మల్లేష్,లింగస్వామి, నూతి సైదులు, గాదె గీత, రాములు,సిపిఎం మండల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి,చొప్పరి మల్లేశం,పాలమాకుల అర్జున్, శీలా రాజయ్య, సరోజ, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కుట్రలు కుతంత్రాలతో కేసీఆర్ చరిత్ర ను చేరపలేరు.. బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు..

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ కి సిట్ నోటీసుల పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గపు, అరాచక చర్యలకు వ్యతిరేకంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మక్త మహబూబ్ పేట్ లో భారీ నిరసన కార్యక్రమం చేపట్టిన బీఆర్ఎస్ శ్రేణులు కుట్రలు, కుతంత్రాలతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కేసీఆర్ ను అప్రదిష్ట పాలు చేసే కార్యక్రమాలను ప్రజలు గమనిస్తున్నారు అని వాటిని తిప్పికొట్టడానికి బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు సన్నద్ధం అయ్యాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తౌట్ రెడ్డి సంతోష్ రెడ్డి, బిఎస్ఎన్ కిరణ్ యాదవ్, రోజా, గోపరాజు శ్రీనివాసరావు, వాలా హరీష్, పార్నంది శ్రీకాంత్, నర్సింగరావు, సురేష్ గౌడ్, రాజు ముదిరాజ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.





# కొత్తపేట్ మారుతినగర్ లో భాగ్యనగర్ బ్రాహ్మణ సమాజం ఆధ్వర్యంలో సుందరకాండ పారాయణం

**శ్రీ రామ శాంతి కళ్యాణం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ పవన్ కుమార్**

**ఎల్బీనగర్ ఫిబ్రవరి 1, ( క్రైం మిర్రర్ ప్రతినిధి):** కొత్తపేట డివిజన్ మారుతి నగర్ లో భాగ్యనగర్ బ్రాహ్మణ సమాజం లో నిర్వహించిన సుందరకాండ పారాయణం కార్యక్రమంలో భాగంగా శ్రీరామ శాంతి కల్యాణంలో కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సమాజం కార్యవర్గ సభ్యులు భవాని, వైష్ణవి ప్రసాద్, నందకుమార్, కర్ర మూర్తి, పప్పు వెంకట్ మరియు బిజెపి నాయకులు వగ్గుల సత్యనారాయణ, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మద్యపానాన్ని నిషేధిస్తూ లింగరాజు పల్లి గ్రామంలో ఏకగ్రీవ తీర్మానం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టు షాపులను నిషేధిస్తూ సర్పంచ్ బొడిగె లింగస్వామిఆధ్వర్యంలో గ్రామ ప్రజలు గ్రామ పెద్దల సమక్షంలో మద్యపాన నిషేధాన్ని నిషేధిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మద్యపానం అమ్మడం వలన పేద మధ్యతరగతి ప్రజలు, యువకులు మద్యానికి బానిసై వారి కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతింటున్నాయని కావున గ్రామ ప్రజలందరి సహకారంతో మద్యపానం నిర్మూలన కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. అనంతరం మద్యపాన నిషేధానికి గ్రామ సభలో తీర్మానం చేసిన సర్పంచ్ లింగస్వామిని యువకులు విద్యావేత్తలు అభినందించారు. కాగా గ్రామ సభలో చేసిన తీర్మానానికి కట్టుబడి మద్యపాన నిషేధానికి స్వచ్ఛందంగా సహకరిస్తామని మద్యపాన నిర్వాహకులు గ్రామస్తులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పాలకమండలి సభ్యులు,గ్రామ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతుంటే ఫేక్ యూనివర్సిటీలతో అడ్మిషన్స్ చేస్తున్న ఫేక్ కన్సల్టెన్సీలు.

- కార్పొరేట్,ప్రైవేట్ ఫేక్ యూనివర్సిటీల అడ్మిషన్స్ ను అడ్డుకున్న వామపక్ష విద్యార్థి,యువజన సంఘాలు.
- ఫేక్ యూనివర్సిటీల,కన్సల్టెన్సీ లపై నిర్వాహకులపై క్రిమినల్ కేసులు పెట్టాలి.
- ఫేక్ యూనివర్సిటీల,కన్సల్టెన్సీ లతో అడ్మిషన్స్ నిర్వహిస్తే చూస్తూ ఊరుకోం.అడ్డుకుంటాం ఖబడ్దార్.
- ఏఐఎస్ఎఫ్ , ఎస్ ఎఫ్ ఐ, ఏ ఐ వై ఎఫ్, పిడి ఎస్ యు,జార్జిరెడ్డి పిడిఎస్ యు ఐసా వామపక్ష విద్యార్థి,యువజన సంఘాల నేతల హెచ్చరిక.
- పోరాట ఫలితంగా విద్య మహోత్సవ్ పేరుతో జరిగిన ఈవెంట్ నిలిపివేత,నిర్వాహకులు అరెస్ట్.

**క్రైమ్ మిర్రర్ ఖమ్మంప్రతినిధి:** ఇంటర్మీడియట్ విద్యార్థులకు, తల్లితండ్రులకు మాయమాటలు చెప్పి ఇంజినీరింగ్, నీట్ అడ్మిషన్ల కోసం ఫేక్ యూనివర్సిటీలతో ఫేక్ కన్సల్టెన్సీతో కార్పొరేట్,ప్రైవేట్ యూనివర్సిటీలు అడ్మిషన్స్ చేస్తున్నారని విద్యార్థులు తల్లితండ్రులు మోసపోవొద్దని అలా అడ్మిషన్స్ నిర్వహిస్తే చూస్తూ ఊరుకోం అన్ని వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల నేతలు ఇటుకల. రామకృష్ణ, తుడుశీ. ప్రవీణ్, చింతల.రమేష్, జి.మస్తాన్, జెమ్మి.అశోక్, మందా.సురేష్, లక్ష్మణ్ లు హెచ్చరించారు. స్థానిక ఖమ్మంలో బైపాస్ రోడ్డు ప్రక్కన దోరేపల్లి కన్వెన్షన్ హాల్ లో ఇంజినీరింగ్, నీట్ అడ్మిషన్ల కోసం ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ఇతర రాష్ట్రాల ఫేక్ యూనివర్సిటీలతో,ఫేక్ కన్సల్టెన్సీలతో నిర్వహించిన విద్య మహోత్సవ్ పేరుతో నిర్వహించిన కార్యక్రమాన్ని వామపక్ష విద్యార్థి,యువజన సంఘాల ఆధ్వర్యంలో




అడ్డుకోవడం జరిగింది.ఈ సందర్భంగా పోలీసులకు,సంఘాల నేతలకు తీవ్ర వాగ్వాదం జరిగింది.గేట్లు నెట్టుకుని పోయి ఈవెంట్ బ్యానర్లను, కటౌట్ లను చించివేయడం జరిగింది.

# కెసిఆర్ పై అక్రమ సిట్టుకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ధర్నా

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో కేటీఆర్ ఆదేశానుసారం పైళ్ళ శేఖర్ రెడ్డి పిలుపుమేరకు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో వలిగొండ పట్టణ కేంద్రంలో కెసిఆర్ పై అక్రమ సీట్టు విచారణకు నిరసనగా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి మాజీ జడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ కెసిఆర్ పదేండ్ల పాలనలో అభివృద్ధిలో సంక్షేమంలో అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండేటట్టు చేశాడు, వీళ్లకు పరిపాలన చేతగాక కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి కలిసి కెసిఆర్ పై కక్షపూరితంగా అక్రమ సిట్టు విచారణకు పిలవడం దుర్మార్గమైన చర్య అని రేవంత్ రెడ్డికి పరిపాలన చేతగాక ప్రజలకు ఇస్తామన్న 6 గ్యారంటీలను ఇవ్వకుండా ప్రజలను తప్పుదోవపట్టించడానికి చిల్లర రాజకీయాలు చేస్తూ కెసిఆర్ పై నిందలుమోపుతున్నారనిఆవేదన వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పైళ్ల రాజవర్ధన్ రెడ్డి వంగాల వెంకన్న గౌడ్ మాజీ జెడ్పిటిసి మొగుళ్ళ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ పల్సం రమేష్ గౌడ్ పట్టణ అధ్యక్షులు ఎండి అప్రోచ్ నాయకులుఎలిమినేటి జంగారెడ్డి,కొమురెల్లి సంజీవరెడ్డి కీసర్ల



సత్తిరెడ్డి కొండూరు వెంకటేశం గౌడ్ ఐటి పాముల ప్రభాకర్ సర్పంచులు రాపోలు గోపి,బుడిగె లింగస్వామి,ఆవుల నరసింహ,జడిగే బిక్షపతి,తిరుమలేష్, సోషల్ మీడియా అధ్యక్షులు కూచిమల్ల సుధాకర్,పబ్బు వెంకటరమణ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎడవెల్లి శాంతి కుమార్,బలుగూరి నరేష్ రెడ్డి,పోలపాక సత్యనారాయణ, అసిరెడ్డి జనార్దన్ రెడ్డి గంగారం రమేష్ కాసుల పెద్దులు పబ్బు స్వామి మల్లం నరేష్ నాగిళ్ల యాదగిరి కూచు మల్ల నాగేష్ కడివేరి యాదగిరి మొగిలి పాక రమేష్ చెవ్వ వెంకటేశం, శంకర్ రెడ్డి పబ్బు బాలకృష్ణ నీలం నరేందర్,మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర సృష్టికర్తల జోలికి వస్తే చరిత్రహీనులుగా మిగిలిపోతారు : సబితాఇంద్రారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** రాజకీయ కక్ష తోనే కెసిఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం వేధింపులకు గురి చేస్తుందని మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆరోపించారు. మీర్పేట్ డివిజన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ సబితా ఇంద్రారెడ్డి ఆదేశాలతో డివిజన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, మరియు రామిడి రాంరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగినది. తదానంతరం మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డితో గులాబీ దండుగా కలిసి క్యాంపు కార్యాలయం నుంచి జిల్లెల గూడా, మీర్పేట్, అల్మాసగూడ, బడంగ్పేట్ మీదుగా బాలాపూర్ రోడ్ వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి, నల్ల జెండాలు చేతబట్టి కాంగ్రెస్ డౌన్ డౌన్ జై కేసీఆర్ అంటూ నినాదాలు చేస్తూ నిరసన తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా సబితా ఇంద్రా రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఎన్నో అలవికాని హామీలిచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ దొంగలు ఆ హామీలను



నెరవేర్చడం చేతకాక పరిపాలనను గాలికొదిలేసి రాష్ట్రాన్ని నాశనం చేస్తూ ప్రజా వ్యతిరేకతను తట్టుకోలేక.. వారి దృష్టి మళ్లించేందుకే ఉద్యమ నాయకుడు, బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కి రాజకీయ కక్షతో ఆధారాలు లేని ఫోన్ ట్యాపింగ్ అనే అక్రమ కేసులో నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చరిత్ర సృష్టికర్తల జోలికి వస్తే, చివరికి చరిత్రహీనులుగా మిగిలిపోవడం ఖాయం. ఈ తెలంగాణ కేసీఆర్ 25 ఏళ్ల నిరంతర శ్రమ ఫలితం. తెలంగాణకు అన్నీ తానై ముందుండి నడిపించారు. అలాంటి కేసీఆర్ పై నేడు కేవలం రాజకీయ కక్షతో, తలాతోకా లేని కేసులు పెట్టి, విచారణల పేరుతో ఆయన స్థాయిని తగ్గించాలని ప్రయత్నిస్తున్నారు. తెలంగాణ పట్ల ఎలాంటి నిబద్ధత లేని వ్యక్తి చేస్తున్న కుట్ర ఇది, ఇప్పుడు మీరు చేస్తున్న ప్రతి చర్యకీ సమాధానం సాధారణంగా ఉండదు. ఈసారి అంతకుమించి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు మహిళలు వేల సంఖ్యలో పాల్గొన్నారు.



## నాగర్గుల్ విశ్వబ్రాహ్మణ సంఘం 7వ వార్షికోత్సవం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** నాదర్‌గుల్ లో విశ్వబ్రాహ్మణ అసోసియేషన్ ఏడో వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి సంఘం సభ్యులు, ప్రముఖులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.వేములకొండ జంగాచారి నేతృత్వంలో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంఘ గౌరవ సభ్యులు మాజీ కార్పొరేటర్ మీర్పేట్ బిజెపి అధ్యక్షులు బిక్షపతి చారి మాట్లాడుతూ అసోసియేషన్ 1500 మంది విశ్వబ్రాహ్మణ కుటుంబాలతో చేరుకోవడం విశేషమని, ప్రస్తుతం సంఘం వద్ద 2 కోట్ల రూపాయల నిధులు అందుబాటులో ఉన్నాయని, వీటి ద్వారా సమాజహిత కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, సేకరించిన నిధులను కేవలం పొదుపుకే పరిమితం చేయకుండా, అర్హులైన వారికి అండగా నిలుస్తున్నామని, వృత్తి నైపుణ్యాల కోసం శిక్షణ కార్యక్రమాలు, వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు మరియు పెట్టుబడుల కోసం ఈ నిధులను వెచ్చిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో అసోసియేషన్ సహాయ వ్యవస్థాపకులు గన్నోజు రాజు చారీ, గౌరవ సలహాదారులు పసునూరి బిక్షపతి చారి, శ్రీహరి చారి, అధ్యక్షుడు డాక్టర్ వి.సాయి ప్రశాంత్ చారి, ప్రధాన కార్యదర్శి కే. విద్యానంద చారి, కోశాధికారి పీ.వెంకటాచారి, సోమాచారి, నరేష్ చారి, బ్రహ్మాచారి, సురేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## అధికారులది నిర్లక్ష్యం.. పాలకులది అలసత్వం

- ప్రజల ప్రాణాలకంటే రాజకీయ కార్యక్రమాలే ముఖ్యమా : రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ శంషాబాద్ జోన్, బడంగ్పేట్ సర్కిల్ 61వ డివిజన్ ఇంద్రా నగర్ లో దాదాపు 4000 మంది ప్రజలు నివసిస్తున్నప్పటికీ, ఇప్పటికీ అవుట్‌లెట్ డ్రైనేజీ లేకపోవడం పాలన ఎంత దివాళా తీసిందో స్పష్టంగా చూపిస్తోందని బిజెపి నాయకులు రామకృష్ణారెడ్డి రెడ్డి తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో 12 సెప్టిక్ ట్యాంకులు నిండిపోయి గత కొద్ది రోజులుగా మురుగు నీరు బయటకు వచ్చి దుర్గంధంతో జ్వరాలు, రోగాలు వ్యాపిస్తున్నా పాలకులకు కనబడటం లేదా ప్రజల ప్రాణాలకంటే రాజకీయ కార్యక్రమాలే ముఖ్యమా ఇదే కాలనీలో కొన్ని రాజకీయ పార్టీలు పార్టీ చేరికలు, హడావుడి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, కానీ ప్రజలు మురుగునీటిలో బతుకుతున్న దృశ్యం మాత్రం వారికి కనిపించడం లేదని, స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ సిట్ విచారణకు రావాలని పిలుపునిస్తూ రోడ్డెక్కి నిరసన చేయడం బాగానే ఉంది కానీ మీ నియోజకవర్గంలో ప్రజలు మురుగునీటితో నరకం అనుభవిస్తుంటే, ఈ సమస్యల కోసం మీరు ఎందుకు మాట్లాడడం లేదని భారతీయ జనతా పార్టీ సూటిగా ప్రశ్నిస్తోందని, బడంగ్పేట్ సర్కిల్ ప్రజల సమస్యలను పదేపదే అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నా సమస్యల పరిష్కారంలో అధికారులు పాలకుల విఫలమవుతున్నారని, ఇంద్రా నగర్‌లో తక్షణ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయకపోతే, ప్రజల ఆరోగ్య సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోకపోతే,భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఇంద్రా నగర్ ప్రజలందరితో కలిసి బడంగ్పేట్ సర్కిల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని రాళ్ల గూడం రామకృష్ణారెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకులు ఏనుగు రాంరెడ్డి, వేణుగోపాల్, నరేష్, శ్రీనివాస్ చారి, ఆంజనేయులుయాదవ్, ప్రవీణ్ గౌడ్, పవన్, సతీష్ నంద చైతన్య సుధాకర్, శివ తదితరులు పాల్గొన్నారు.